తొలి వెలుగు
సోమవారం, 26 జులై 2021
www.tolivelugu.com
హైదరాబాద్
తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)

# ఎట్టకేలకు..

## ప్రపంచ వారసత్వ కట్టడంగా!

**హైదరాబాద్, తొలి వెలుగు:**



కాకతీయ శిల్ప కళకు అరుదైన గుర్తింపుదక్కింది. మన రామప్పఆలయానికి ఎట్టకేలకు ప్రపంచవారసత్వ గుర్తింపు దక్కింది. చైనాలోని ఫ్యూజూలో యునెస్కో ఈ మేరకు ప్రకటన చేసింది. తెలుగురాష్ట్రాలకు సంబంధించి ఈ గౌరవం దక్కిన తొలికట్టడం ఇదే.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# మేరీకోమ్..సూపర్ పంచ్




**న్యూఢిల్లీ, తొలివెలుగు :** టోక్యో ఒలింపిక్స్‌లో భారతబాక్సర్ మేరీ కోమ్ పంచ్‌లు అదిరిపోయాయి. 51కేజీల విభాగంలో డొమినికన్ రిప్లబిక్ బాక్సర్ హెర్నాండెజ్‌ను ఓడించింది. 4-1 తేడాతో విజయం సాధించింది. ఈగెలుపుతో రౌండ్-16లోకిఅడుగుపెట్టింది.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# కుడిభుజం అన్నావ్

- **ఇప్పుడు దయ్యమయ్యానా**



సీఎం కేసీఆర్ పై మాజీ మంత్రి ఈటల రాజేందర్ దాడి పెంచారు. ఆ నాడు నా కుడి భుజం, నా తమ్ముడు అని ఆకాశానికి ఎత్తారు. కానీ ఇప్పుడు దయ్యాన్ని అయ్యానా అంటూ మండిపడ్డారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయటంతో పాటు టీఆర్ఎస్ కోసం ఎంతో శ్రమించానన్నారు.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# నిండా ముంచారు







అమ్మ పెట్టదు.. అడుక్కోనివ్వదు అన్నట్టుంది కేసీఆర్ సర్కార్ నిర్వాకం. భారీ వర్షాలతో లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్న వేళ.. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర రైతులకు పైసా సాయం కూడా అందకుండా పోతోంది. రాష్ట్రంలోని రైతులను ఆదుకునేందుకు ఏ రకమైన పంట బీమా అమల్లో లేకపోవడంతో.. వారంతా ఇప్పుడు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చింది. అటు కేంద్రం తీసుకొచ్చిన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయకుండా.. ఇటు రాష్ట్రంలో కొత్తగా వేరే బీమా పథకం ఏదీ అమలు చేయకుండా రైతులని నిండా ముంచారు ముఖ్యమంత్రి కేసీఆర్.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

- **పంటబీమా లేక రోడ్డున పడ్డ రైతన్న**
- **వరదలతో లక్షలాది ఎకరాల్లో నష్టం**
- **కేంద్రం ఫసల్ బీమా అమలు చేయలేదు**
- **టీఆర్ఎస్ సర్కార్ బీమా పథకమేదీ లేదు**
- **సారు.. కారు.. రైతుల్ని నిండాముంచారు**

# టీఆర్ఎస్ ఎంపీపై చీటింగ్ కేసు!

**హైదరాబాద్, తొలి వెలుగు:**



టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు బండా ప్రకాష్ పై చీటింగ్ కేసు నమోదైంది. ఆయనతోపాటు మరో ఇద్దరిపై వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండ

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# ఎందుకంత నోటి!



**హైదరాబాద్, తొలి వెలుగు:**

తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి తీరు మరోసారి వివాదాస్పదమైంది. నాగర్ కర్నూల్ జడ్పీ సమావేశానికి వెళ్లిన నిరంజన్ రెడ్డి.. మీడియా ప్రతినిధులపై నోరు పారేసుకున్నారు. కవరేజీకోసం వెళ్లినవారిపట్ల చిర్రుబుర్రులాడారు.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# కేసీఆర్ కులదైవమా?

## మరోసారి దళితులకు అవమానం!

**హైదరాబాద్ ప్రతినిధి, జులై 25(తొలి వెలుగు):**

ఓవైపు దళిత బంధు అంటారు.. ఇంకోవైపు అవమానాలకు గురి చేస్తారు.. గులాబీ రాజ్యంలో దళితులకు న్యాయంజరుగుతుందా..? మాట ఇవ్వడం.. మర్చిపోవడం అలవాటు చేసుకున్న కేసీఆర్ ను హుజూరాబాద్ దళితులు నమ్ముతారా..? దళితుడ్ని సీఎం చేస్తానంటే నమ్మారు.. మూడుఎకరాల భూమి అనగానే ఓట్లు గుద్దారు. మరి.. ఇప్పుడు ఉప ఎన్నిక వేళ కేసీఆర్ ఎత్తుకున్న దళిత బంధు రాగం సక్సెస్ అవుతుందా? ముమ్మాటికీ కానివ్వమనిఅంటున్నారు బుడగజంగాల కులస్థులు. హుజూరాబాద్‌లో గెలవాలని నానా తిప్పలు పడుతున్న టీఆర్ఎస్.. కులాలవారీగా ప్రజలను విభజించి గాలంవేస్తోంది. అందులోభాగంగా బుడగ జంగాల కులస్థులతో సమావేశం ఏర్పాటు చేసింది. కేసీఆర్ సమీప బంధువు శ్రీనివాసరావు హాజరై ప్రసంగించారు.




అయితే బుడగ జంగాల ఓట్లను రాబట్టేందుకు ఆధికార టీఆర్ఎస్ నేతలు చేసిన హడావుడి.. ఆ పార్టీకే తలనొప్పి తెచ్చిపెట్టింది.

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# కావాల్సింది గురుకుల 'బంధు'

## దళిత బంధుపై ఆర్ఎస్ సంచలనం



**హైదరాబాద్, తొలి వెలుగు:**

జీవితమంతా ఒకరి మీద ఆధార పడేలా కాదు.. తమ కాళ్ల మీద తాము నిలబడే పథకాలు సృష్టించండి. ఇదీ దళితబంధుపై రిటైర్డ్ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు. దళితులకు ఇప్పుడుకావాల్సింది దళితబంధు వంటి పథకాలు కాదు... గురుకుల బంధు వంటి పథకాలన్నారు. ఓ కుటుంబానికి ఇప్పుడు 10లక్షలు, ఆ తర్వాత రోజుల్లో 20లక్షలు పంచటం కాదు... ఆ కుటుంబం తన కాళ్లపై గొప్పగా నిలబడేందుకు ప్రొత్సాహమివ్వాలి. అందుకు గురుకులాల సంఖ్య ను పెంచి మరింత ఎక్కువగా పేద, అణగారిన ప్రజలు చదువుకునే అవకాశం ఇవ్వాలి. ఆ కుటుంబంలో చిన్నారులు బాగా చదువుకొని ఉన్నత స్థానానికి వచ్చేందుకు ఈడబ్బు ప్రభుత్వమే ఖర్చు చేస్తే...ఆకుటుంబానికి శాశ్వతపరిష్కారంచూపినట్లు అవుతుం దని, ఒక్క తరాన్ని బాగు చేస్తే భవిష్యత్‌లో ఇక వారికిఅండగా ఉండాల్సిన అవసరమేఉండదని ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ కామెంట్ చేశారు.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# మరో భారీ కుట్ర

## ఈటల పాదయాత్రే టార్గెట్


ఈటల దళిత బాధితుల సంఘం

**హైదరాబాద్, తొలి వెలుగు:**

హుజురాబాద్ ఉప ఎన్నిక రాజకీయమంతా.. ఇప్పుడు దళిత సామాజికవర్గం చుట్టే తిరుగుతోంది. ఓవైపు దళిత బంధు పథకంతో గంపగుత్తగా వారి ఓట్లను వేయించుకునేందుకు ప్రయత్నిస్తున్న గులాబీ బాస్.. మరోవైపు ఈటలకు వారిని దూరంచేసేందుకు అన్నిమార్గాలను వెతుకుతున్నారు. కానీ కేసీఆర్ ఇన్‌స్టంట్ స్కీమ్.. దళిత బంధు పెద్దగా వారిపై ప్రభావం చూపించకపోవడంతో మరో మార్గంలో నరుకొస్తున్నట్టుగా తెలుస్తోంది.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# వేతనాలు ఈసారైనా..?

**హైదరాబాద్ ప్రతినిధి, జులై 25(తొలి వెలుగు):**

హామీ ఇవ్వడం.. మర్చిపోవడం.. మాయ చేయడం.. కేసీఆర్ కు వెన్నతో పెట్టిన విద్య. ఇది తరచూ ప్రతిపక్ష నేతలు చేసే విమర్శ. వాళ్లు అలా అనడానికి కారణాలు అనేకం. ఎందుకంటే ఇచ్చిన హామీల్లో చాలా వరకు కేసీఆర్ అమలు చేయలేదు.

https://tolivelugu.com/ **- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# ఒక్కరూ నమ్మట్లేదు



- **హుజూరాబాద్ పోయినట్టేనా?**
- **దళిత బంధుపైనే కేసీఆర్ ఆశలు**
- **నమ్మకం కోల్పోయిన దళితులు**
- **జీతాలే ఇయ్యలే..పథకాలేం ఇస్తడు**
- **హామీలు ఎన్ని చూడలేదని విమర్శలు**

**హైదరాబాద్ ప్రతినిధి, జులై 25(తొలి వెలుగు):**

హుజూరాబాద్ ఉపఎన్నిక కేసీఆర్‌ను ముప్పుతిప్పలు పెడుతోంది. దీనికిఆయనఅనుసరిస్తున్నవిధానాలే నిదర్శనమనిఅంటున్నారు విశ్లేషకులు. దళిత బంధుపథకాన్ని హుజూరాబాద్ నుంచే ప్రారంభించాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నాడు. ఆ నియోజకవర్గానికి చెందిన శ్రీనివాస్‌నే ఎస్సీకార్పొరేషన్ చైర్మన్‌గా నియమించాడు. ఇక్కడ ఇంట్రెస్టింగ్ విషయం ఏంటంటే.. ఇప్పటిదాకా పలు కార్పొరేషన్స్‌కు చైర్మన్లుగా నియామకంఅయిన ఎవరూ పెద్ద ఎత్తున జనాన్ని ప్రగతి భవన్‌కు తీసుకొచ్చిన దాఖలాలు లేవు. కానీ..




**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

# దళిత బంధు

## ఇప్పట్లో వుంటుందా!

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**

https://tolivelugu.com/

# జనం చస్తే మాకేంటి..!

ప్రోటో కాల్ పేరుతో పోలీసులు చూపిన అత్యుత్సాహం విమర్శల పాలైంది. హైదరాబాద్ మసబ్ ట్యాంకు దగ్గర హెూంమంత్రి మహమూద్ అలీ వస్తున్నాడని.. ట్రాఫిక్ ను ఆపేశారు పోలీసులు. ఆ సమయంలో ఓ అంబులెన్స్ ట్రాఫిక్ లో చిక్కుకుపోయింది.

**- వివరాలు వెబ్‌సైట్‌లో..**